# కదంబ కంజరి

కంజరితోపాటు వయోలిన్, డోలక్ వాద్యాలలో చెప్పేకథ కదంబ కంజరి. జానపద సాహిత్యంతో పాటు కొత్తబాణీలుగల పాటలను కథకుడు కంజీర వాయిస్తూ పాడుతాడు. మిగిలిన వాద్యాలు సహాయం అందిస్థాయి. శ్రీ కారెపు మోహనరావు 1974 సంవత్సరంలో కదంబ కంజరి అనే నూతన ప్రక్రియను చేయడం మొదలుపెట్టారు. వీరిది పశ్చిమగోదావరి జిల్లాలోని మార్టేరు గ్రామం. ఆయన తరువాత ఆయన కుమారుడు శ్రీనివాస్ అంగవైకల్యం ఉన్నప్పటికీ తన తండ్రి మొదలుపెట్టిన కదంబ కంజరికథకు బహుళ ప్రాచార్యం చేశారు. ఈ కథకుడు పాటపాడుతూ నృత్యం చేస్తూ వేదికపై పాటకు అనుగుణంగా తిరుగుతూ ఉంటాడు. వీరు మాల కులానికి చెందినవారు. వీరు చెప్ప కథలు (1) శ్రీ వీరబ్రహ్మంగారి చరిత్ర. (2) అంబేద్కర్ చరిత్ర మొదలైనవి. తూర్పుగోదావరి జిల్లాలోని గన్నవరం గ్రామ వాస్తవ్యులు ఖాదర్‌వాలి కూడా కదంబ కంజరి కథ చెబుతున్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో వీరిద్దరే కదంబ కంజరి కథ చెబుతున్నారు. పండగలకు, దేవతల ఉత్సవాలకు ఈ కథ చెప్పించుకుంటారు.




కంజరి వాద్యంతోపాటు వయోలిన్, డోలక్ వాద్యాల సమ్మేళనం వలన కథకు నిండుదనం వచ్చి ప్రేక్షకులను అలరిస్తుంది.